నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# హైదరాబాద్

ఆదివారం 26 నవంబర్ 2023
SUNDAY, NOVEMBER 26, 2023 | HYDERABAD | పేజీలు PAGES : 16



గోషామహల్ నియోజకవర్గం పరిధిలో శనివారం జరిగిన రోడ్ షోలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్, చిత్రంలో ప్రజలకు అభివాదం చేస్తున్న గోషామహల్ బీఆర్ఎస్ అభ్యర్థి నందకిశోర్ వ్యాస్ బిలాల్ తదితరులు



మలక్‌పేటలో బీఆర్ఎస్ అభ్యర్థి తీగల అజిత్‌రెడ్డికి మద్దతుగా మంత్రి కేటీఆర్ నిర్వహించిన రోడ్ షోకు భారీగా హాజరైన జనం

# గోషామహల్.. నాది బాధ్యత

## « నియోజకవర్గాన్ని దత్తత తీసుకుంటా.. »

- గులాబీ జెండా ఎగురవేయండి
- నంద కిశోర్ వ్యాస్‌ను గెలిపించండి
- కష్టపడితే మనదే విజయం
- ధూల్ పేట కళాకారులకు చైనాలో శిక్షణ
- కార్వాన్‌లో 50 పడకల దవాఖాన.. మలక్‌పేటలో ఐటీ టవర్
- పెద్ద అంబర్‌పేట వరకు మెట్రో రైలు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్
- గోషామహల్, మలక్‌పేట నియోజకవర్గాల్లో రోడ్ షో

సెంటర్ స్ప్రెడ్‌లో..

**రాష్ట్రంలో సమగ్రాభివృద్ధే** ఏకైక ఎజెండాగా సీఎం కేసీఆర్ పని చేస్తున్నారని, అలాంటి నాయకత్వానికి అందరూ మద్దతు తెలుపాలని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ అన్నారు. శనివారం గోషామహల్, మలక్‌పేట నియోజకవర్గాల్లో జరిగిన పలు రోడ్ షోలలో ఆయన ప్రసంగించారు. గోషామహల్‌లో గులాబీ జెండా ఎగురవేయాలని, బీఆర్ఎస్ అభ్యర్థి నంద కిశోర్ వ్యాస్ బిలాల్‌ను గెలిపిస్తే నియోజకవర్గాన్ని తాను దత్తత తీసుకుంటానని చెప్పారు. ధూల్‌పేట కళాకారులను చైనాకు పంపించి శిక్షణ ఇప్పిస్తామన్నారు. అలాగే ధూల్‌పేటలో జూనియర్ కాలేజీ, కార్వాన్‌లో 50 పడకల దవాఖానను నిర్మిస్తామని హామీ ఇచ్చారు. ఇక మలక్‌పేటలో ఐటీ టవర్‌ను నిర్మిస్తామన్నారు. మలక్‌పేటలో కష్టపడితే బీఆర్ఎస్ గెలుపు కష్టమేమీ కాదన్నారు. ఎవరికీ భయపడొద్దని, అందరికీ అండగా తానున్నానని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వానికి అభివృద్ధే కులం, సంక్షేమమే మతం అని అన్నారు. అభివృద్ధి, సంక్షేమాలు కొనసాగాలంటే బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

**- సిటీబ్యూరో, నవంబర్ 25 (నమస్తే తెలంగాణ)**

## 28, 29, 30వ తేదీల్లో..

# వైన్స్, బార్లు బంద్

సిటీబ్యూరో, నవంబర్ 25 (నమస్తే తెలంగాణ) : అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీసు కమిషనరేట్ల పరిధిలో ఈ నెల 28న సాయంత్రం 5గంటల నుంచి 30 సాయంత్రం 5గంటల వరకు మద్యం షాపులు, బార్ అండ్ రెస్టారెంట్లను మూసివేయాలని మూడు కమిషనరేట్ల పోలీసు కమిషనర్లు ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా ఓట్ల లెక్కింపు నేపథ్యంలో డిసెంబర్ 3న ఉదయం 6 గంటల నుంచి లెక్కింపు పూర్తయ్యే వరకు ట్రై కమిషనరేట్ల పరిధిలోని మద్యం దుకాణాలు, బార్లను మూసివేయాలని ఆదేశాల్లో పేర్కొన్నారు. స్టార్ హోటల్స్, పబ్బులు, క్లబ్బుల్లో కూడా మద్యం సరఫరాను నిలిపివేస్తున్నట్లు వెల్లడించారు.